టి.ఆర్.శేషాద్రి

# వాళ్లూ మనుషులే!




సాయంకాలం ఆరున్నరవుతుంది. అలసి సొలసి ఆఫీసు నుంచి వచ్చి డ్రాయింగ్ రూమ్‌లో చతికిలబడి శ్రీమతి ఇచ్చిన టీ చప్పరిస్తూ ఆ వేళొచ్చిన పోస్టు చూస్తూ కూర్చున్నా, బట్టలన్నా మార్చుక కుండా.


"ఏమండోయ్! ఆ మనిషెవరండి బాబు! ముక్కూ మొగం తెలియక పోయినా 'వదినా" అంటూ వరుస కలుపుతూ తన దస్తంతో నన్ను గంట సేపు విసిగించాడు. వెళ్లి పది, పదిహేను నిముషాల్లో వచ్చివా రావచ్చు. ఈ సారి మాత్రం భరించటం నావల్ల కాదు" అంటూ తెలుగు సినిమా పాటలా అర్థం కాకుండా చెప్పి లోపలికి పోబోయింది.

తలెత్తి నాకేమీ అర్థం కాలేదన్నట్లుగా శ్రీమతి వైపు చూచాను. "అదేమిటండీ! అలా చూస్తారు. ఎవరో మాధవ్‌ట. మీరూ బాగా తెలుసన్నాడు. మీరూ, వాళ్ల నాన్నగారు కలిసి రూర్కెలాలో పనిచేసారట కదా. ఇంటి పక్కనే వున్నారట కదా. మీరుదయం ఆఫీసుకెళ్లగానే భార్యతో సహా వచ్చి సోదంతా చెప్పాడండి. సుత్తి వీరభద్రరావే ఈయన కన్న నయమని పించాడండి. కాని ఏమాట కామాటే చెప్పుకోవాలి. ఆవిడ మాత్రం! అదే నండి ఆయన భార్య మాత్రం మౌనంగా వుండి పోయి మాట్లాడే అవకాశాన్నంతా ఆయనకే ఇచ్చిందండి. ఈయన మాత్రం తన సోదితో విసిగించాడనుకోండి. అన్నట్లు చెప్పటం మరిచాను. ఆయన డాక్టర్‌ట. ఆయన శ్రీమతి కూడా డాక్టరేనట. ఇద్దరూ కె.జి.హెచ్‌లో పనిచేస్తున్నారట. అదేనండి 'శ్రీకన్య' థియేటర్ ఎదురుగా ఖాళీ అయిన పోర్షన్‌లో క్లినిక్ పెడతారట. ఏదో మాటల సందర్భంలో ఆ పోర్షన్ యజమాని అప్పారావు మీ గురించి చెప్పాడట. ఇంకేముంది, వెంటనే మన ఇంటికి బయలుదేరి వచ్చాడట".

ఫుల్‌స్టాప్, కామాలు లేకుండా చెప్పుకు పోతున్న శ్రీమతి వైపు ఆశ్చర్యంగా చూచాను. ఆ వచ్చిన వ్యక్తి పాపం మా ఆవిడను ఎంతగా విసిగించాడో ఆమె మాటల్లోనే తెలుస్తున్నది.

"అయితే ఏమిటట?" అసలు పాయింటు రాబట్టుదామని మా ఆవిడ నడిగాను, షూ విప్పుకుంటూ.

"అదేనండి. వాళ్లు పెట్టబోయే 'క్లినిక్'ను మీ చేతుల మీదుగా ప్రారంభించాలట.




మిమ్మల్ని వప్పిస్తేకాని వదలని మొండికేసాడు.

'బాబూ! ఇటువంటి విషయాల్లో నేను సాధారణంగా తలదూర్చను. ఆయనకారోజు ఇంకా ఏమన్నా ఇతర ప్రోగ్రామ్స్ వున్నా యేమో తెలియదు' అని ఎంతగా చెప్పినా వింటేగా.

ఈ విషయంలో మిమ్మల్ని వప్పిస్తానని మాట ఇచ్చిందాకా వదలలేదండి బాబు. అతగాడివాలకం చూస్తుంటే పెద్ద 'సెమి క్రాక్'లాగా వున్నాడండి. డాక్టరై వుండి అంత చాదస్తమేమిటండి? చిన్న గంటన్నరలో నాలుగు టీలు, డజను సిగరెట్ పీకలు వూదేసాడండి. ఉన్నది కొంత సేపే యీ మహానుభావుడి అనుమానాలు, చాదస్తం, వాగుడిని భరించేటప్పటికి మా పెద్దలు గుర్తుకొచ్చారు. మరి ఆ మహాఇల్లాలు - అదేనండి ఆయన భార్య. డాక్టరు మాధవి, రోజూ యీయన్ను ఎలా భరిస్తున్నదో - ఆవిడ ఓర్పుకు కోటి దండాలు' అంటూ ఆవిడపై బోలెడు జాలిని కురిపించింది.

మా ఆవిడ వాక్ ప్రవాహానికి అడ్డం వేస్తూ "అన్నయ్యగారు!" అంటూ ఓ సన్నపాటి పొడుగాటి వ్యక్తి మెడికల్ రిప్రజెంటేటివ్ డ్రస్సులో సాధారణ ఫార్మాలిటీస్ కూడా పాటించకుండా నరాసరి లోపలికొచ్చాడు. ఈ వ్యక్తి ఎవరబ్బా అని మనసులో తర్జన భర్జన చేస్తుండగానే "నేనండి అన్నయ్యగారు. విఠల్ రావు గారి అబ్బాయిని. గుర్తించలేదా? మీ 'ఇంటి ప్రక్కనే రూర్కెలాలో వుండే వాళ్లం. అప్పుడే మర్చిపోయారా అన్నయ్యగారు!" అంటూ మళ్ళీ వరుస కలిపాడు. అతను మాట్లాడటం ఆపిన తరువాత గాని నా మస్తిష్కం పనిచేయటం ప్రారంభం కాలేదు. ఎప్పుడో ఇరవై సంవత్సరాలనాటి సంఘటనలు, దృశ్యాలు నా మనోఫలకంపై కదలాడ ప్రారంభించాయి.

అవి నేను కొత్తగా రూర్కెలాలో ఉద్యోగంలో చేరిన రోజులు. నా క్వార్టరు ప్రక్కనే వున్న రావుగారి కుటుంబంతో పరిచయం కలిగింది. పైపెచ్చు తెలుగువారు కావటం వల్ల మా పరిచయం మరింతగా పెరిగింది. రావుగారికి సంతానం ఎక్కువ. ఆయన ఇద్దరు, ముగ్గురు పిల్లలు నా క్వార్టరులోనే చదువుకొని, రాత్రిళ్ళు అక్కడే నాకు తోడుగా పడుకొనే వాళ్ళు. నేను కూడా వాళ్ల వల్ల కొంచెం బోర్ లేకుండా ఫీలయ్యేవాణ్ణి. ఆ విషయాలన్నీ ఒక్క సారిగా జ్ఞప్తికొచ్చి "ఏమోయ్! ఇంతకూ నీవు వైజాగ్ వచ్చి ఎన్నాళ్ళయ్యింది? మీ అమ్మ, నాన్న కులాసానా? తమ్ముళ్ళందరికీ ఉద్యోగాలు వచ్చాయా? మీ చెల్లాయి పెళ్ళి చేసారా? ఇంతకీ నీవు ఎన్నో వాడివి" అంటూ నా అనుమానాలన్నింటిని ప్రశ్నల రూపంలో అతనిపై కురిపించాను.

నా కొద్ది పాటి ఆదరణ, పలకరింపుకే అతను పొంగిపోయి "అమ్మా, నాన్న రెండు సంవత్సరాల క్రితం కాలం చేశారు. తమ్ముళ్లందరూ ఉద్యోగస్థులై ఎవరి మానాన వాళ్లు బ్రతుకు తున్నారు. చెల్లాయికి పెళ్లయింది. నేను మాత్రం ఎం.బి.బి.ఎస్. పూర్తి చేసి ఇక్కడే కె.జి.హెచ్‌లో డాక్టరుగా పనిచేస్తున్నాను. అన్నట్లు మా ఆవిడ కూడా డాక్టరే. మాది లవ్ మారేజ్. పెద్దలు వద్దన్నా ఆమెను వివాహం చేసుకున్నాను" అంటూ తమ కుటుంబ చరిత్రనంతా క్లుప్తంగా చెప్పాడు. వెంటనే "వదిన గారు మీకిది వరకే విషయమంతా చెప్పి వుండాలే బయలుదేరండి బ్రదర్! మీ సువర్ణ హస్తాలతో మా క్లినిక్ ప్రారంభిద్దురుగాని" అంటూ తొందరచేయ సాగాడు.


తప్పదన్నట్లుగా బలవంతపు బ్రాహ్మణార్థంలాగా అతని వెంట వెళ్ళి రిబ్బన్ కట్ చేసి ఆ కార్యక్రమం పూర్తి చేసి థాంక్స్ చెప్పి రాబోతుంటే, "అదేమిట బ్రదర్! మీరే నా ఫస్ట్ పేషంట్. మీకు మెడికల్ చెకప్ చేస్తాను" అంటూ నా చెస్టు, వెయిటు, పల్సూ, బి.పి., అవి, ఇవి అన్నీ చూసి "మీది చాలా ఆరోగ్యవంతమైన శరీరమండి" అంటూ ఒక సర్టిఫికెట్ పారేశాడు. ప్రారంభోత్సవం చేసిన వాడిని, ఫస్ట్ పేషంట్‌ను పూరికే షేక్ హాండ్ ఇచ్చిపోతే బాగుండదని ఓ పది రూపాయల నోటును వద్దంటున్నా అతని చేతిలో పెట్టి బయట పడ్డాను, అతను ఇంటిదాకా వచ్చి దిగ పెడతానన్నా వినకుండా.

* * *

ఆర్నెల్ల దాకా డాక్టరు మాధవ్ విషయాలు నాకే మీ తెలియ లేదు. ఆఫీసు పనివత్తిడిలో అతనిక్లినిక్ ఎట్లా నడుస్తున్నదో కూడా తెలుసు కోవాలన్న ఆలోచన, ధ్యాస కలగలేదు. పైపెచ్చు మా ఆవిడకు అతనంటే పెద్ద ఎలర్జీ. ఆవిడ ఎప్పుడూ ఆ ప్రస్తావన తేలేదు. ఆ రోజు రాత్రి భోంచేసి టి.వి.లో గీతాంజలి అయ్యర్ వార్తలు వింటూ కూర్చున్నా. మా కాలింగ్ బెల్ ఒకటే గోల చేస్తుంటే వెళ్లి తలుపు తీసా. ఎదురుగా మాధవ్ భార్య - డాక్టరు మాధవి.

"క్షమించండి బావగారు! మీతో కొంచెం అర్జంటుగా మాట్లాడాలి" అన్నది. అప్పుడే అక్కడ కొచ్చిన నా శ్రీమతి "రామ్మా! లోపలకు" అంటూ సాదరంగా ఆహ్వానించింది. ఆమె వాలకం చూస్తుంటే ఏదో చెప్పలేని బాధతో మానసికంగా అల్లాడిపోతున్నట్లు గోచరించింది. ఆమె ఒక మామూలు డాక్టరుగా నిబ్బరంగా హుందాగా లేదు.

సోఫాలో కూర్చుని అటూ, ఇటూ చూస్తున్న ఆమె వైఖరి చూస్తుంటే ఆమేదో చెప్పలేని బాధల్లో వున్నదని నాకనిపించింది. "ఏమ్మా! బాగున్నారా?" అన్న నాపలకరింపుకు




తండ్రి: "రోజుకు పదిరూపాయలా, నీ సాదరు? ఏమిట్రా నువ్వు చేస్తున్న నిర్వాకం?"

కొడుకు: "ముక్కా కలవటం లేదుగాని, లేకపోతే యిలా అడిగే వాడివేనా నువ్వు?"

"ఏం బాగులేండి బావగారు? ఏం చెప్ప మంటారు?" అంటూ మొదలు పెట్టింది. మాధవ్ డాక్టర్ అయిన ప్రతి చిన్న విషయాన్ని అతిగా ఆలోచిస్తూ, తీవ్రంగా తీసుకుంటాడట. ప్రతిదానికి అనుమానం. కాసేపు చెస్ట్ నొప్పి అంటాడు. మరి కాసేపు 'సిరోసిస్ ఆఫ్ లివర్' అంటాడట. యూరిన్ పచ్చగా వస్తే ఇంకేముంది 'జాండిస్' అంటాడట. నోట్లోపూతపూస్తే మౌత్ క్యాన్సర్ లక్షణాలని నానా హంగామా చేసి తను బాధపడి ఎదుటి వ్యక్తులను బాధలకు గురిచేసే శాడిస్టు లక్షణాలున్నాయట. ...లా శరీరంలో అప్పుడప్పుడూ వచ్చే సాధారణ రుగ్మతలకు కూడా భయంకరమైన వ్యాధుల పేర్లు పెట్టుకొని తీవ్రంగా స్పందించి అతిగా ఆలోచించి ఆయన కష్టమైన మందులు వాడుతూ గగ్గోలు పెడుతూ, ఆయనకు శాంతి లేకుండా, నాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నారండి అంటూ ఆవేదనగా, ఆందోళనగా చెప్పి డాక్టరు మాధవి మామూలు సగటు స్త్రీలాగా ...దించటం నాకు చాల బాధవిపించింది.

ఆమె తిరిగి కన్నీళ్లు ...డుచుకుంటూ "అసలు మా డాక్టర్లలో సగం ...ందికిదే జబ్బు. మెడికల్ వార్డ్స్ – ముఖ్యంగా 'ఇంటర్నల్ మెడిసిన్' స్పెషలైజ్ చేసిన వాళ్ళలో చాలా మందికి లేని జబ్బులు తె...్చి పెడుతున్నా యంటే అతిశయోక్తి కాదు. నిన్నటి నుండి నా ప్రాణాలు తీస్తున్నారను...ండి. హార్ట్ ఎటాక్ లక్షణాలంటారు. ...ంచం దిగటం లేదు. ప్రతిగంట గంటకు బి.పి. రీడింగ్, మూడుపూటలా యూరిన్ చె...్, రెండు పూట్లా ఇ.సి.జి. ఇలా ప్రతి గంట గ...టకు ఏదో ఒక చెకప్ చేసుకుంటూ తీవ్రంగా ...లోచిస్తున్నారు. ప్రతివిషయానికి నైరాశ్యం, వైరాగ్యం ఆయనలో చోటు చేసుకుంటున్నాయి. ఆరునెలల నుండి ఇద్దరం హాస్పటల్ ముఖం కూడా చూడటం లేదు. క్లినిక్ ...రచిన పాపాన పోలేదు. దీని వల్ల ఆర్థికం... కూడా చాలా బాధల్లో వున్నాం. మీరొకసారి ...చ్చి ఆయనకు ధైర్యం చెప్పి ఆయన చాదస్తా...న్ని వదిలించండి. నేను చెపితే వినటం లేదు. కా... అనుకోకుండా వచ్చి మా కాపురం నిలబె...ండి" అంటూ ప్రాధేయ పడింది. మాధవ్ ప్రవర్తన వల్ల ఆ అమ్మాయి ఎంతగా క్ర...ంగిపోతున్నదో అప్పుడుగాని నాకర్థం కాలేదు. వెంటనే 'సరే! పద' అన్నాను. మాతో నా శ్రీమతి తను కూడా వస్తానని బయలుదేరి...ది.

మేము మాధవ్ ఇంటికి ...ళ్లే సరికి అతను నేల మీదపడుకొని శూన్యం...హాలో వున్నాడు. అతని ప్రక్కనే సెలైన్ ...టిల్, మందు




సీసాలు, బి.పి.ఆపరేటస్, ఇతర మెడికల్ రిఫెరెన్స్ పుస్తకాలు పడివున్నాయి. ఆ గది ఒక మెంటల్ హాస్పటల్ గది లాగా వున్నది కాని, ఒక ఆధునిక వైద్య శాస్త్రజ్ఞుని గదిలా నాకనిపించలేదు. మమ్మల్ని చూడగానే, "అన్నయ్యగారూ! వచ్చారా! తెల్లారే సరికల్లా నా ప్రాణం వుంటుందో, వుండదో తెలియదు. మీరు దయచేసి ఇక్కడే వుండి. మిగతా కార్యక్రమాలను కూడా పూర్తి చేసి ఈవిడకు ధైర్యం చెప్పండి" అంటూ తన భార్య వైపు చూస్తూ మీ కన్నా ఆప్తులు మాకిద్దరికీ ఇక్కడ ఎవరూ లేదు" అన్నాడు.


"ఏమయ్యా! మాధవ్! ఎందుకలా నైరాశ్యంగా, వైరాగ్యంగా మాట్లాడతావు. నీకేమన్నా మతిపోయిందా? పైపెచ్చు మీరిద్దరూ డాక్టర్లు. పిడిరాయిలాగా ఆరోగ్యంగా వున్నావు. ఏమిటీ పిచ్చి ప్రేలాపన. నీవు కంగారు పడి ఆ అమ్మాయిని కంగారు పెట్టి బాధపెడతావు" అంటూ పెద్ద తరహాగా నాలుగు కేకలేసి నచ్చచెప్పే సరికి ఓ మోస్తరుగా మామూలు మనిషై "నాకేం ఫరవాలేదు మీరువెళ్లండి అన్నయ్యగారూ! చాల పొద్దుపోయింది" అన్నాడు.

* * *

మరలా తిరిగి ఆరునెలలు దాకా మాధవ్ వాళ్ల సంగతులు గాని, కబుర్లుగాని నాకు ఏమీ తెలియలేదు. నేను కూడా ఆఫీసు పని... ఆరు నెలల పాటు విదేశాల్లో వుండవలసి... కారణంగా వాళ్లను గురించిన ఆలోచనలే రాలేదు. పిచ్చాపాటి మాట్లాడిన తరువాత నా శ్రీమతితో "మాధవ్ వాళ్ల ఎట్లావున్నారు? వాళ్ల సంగతులేమిటి?" అని అడిగాను. "ఇంకా ఎక్కడి మాధవుడండి బాబు! ఆ రాత్రి మనం వెళ్లి వచ్చిన తరువాత నానా గొడవచేసి అనరాని మాటలు అని ఆ అమ్మాయిని వేధించి ఇల్లు మారారట ఆవారంలోనే. ఇదంతా మీరు విదేశాల్లో వుండగా జరిగింది. నెలరోజుల క్రిందట పేపరు తిరగేస్తూంటే తెలిసింది. డాక్టరు మాధవ్ ఫాన్‌కు ఉరేసుకుని చనిపోయాడట. అటు ప్రేమ వివాహం చేసుకొని .... ఇటు ఆప్తులకు దూరమై మానసికక్షోభ ననుభవించి, నా అనేవాళ్ళు లేక బ్రతుకు దుర్భరమై మాధవి కూడా ఆత్మ హత్య చేసుకుందట. పాపం ఈ చిన్నవయసులోనే ఆ దంపతుల బ్రతుకెట్లా అయ్యిందో చూసారా" అంటూ నా శ్రీమతి తెగ బాధపడి పోయింది.

వైద్య శాస్త్రాన్ని అభ్యసించి, ప్రేమించి పెళ్లి చేసుకొని జీవితంలో సంభవించే ఒడుదుడుకులకు అతిగా స్పందించి, సరైన అవగాహన లేక సలహా లిచ్చే పెద్దలు లేక పండంటి జీవితాలని చేజేతులా నాశనం చేసుకున్న ఆ జంటను చూస్తే ఎంత డాక్టర్లయినా! వాళ్లూ మనుషులే అన్న భావం స్ఫురించి వాళ్ల విషాద జీవితం తలచుకొని రెండు అశ్రుతర్పణాలు రాల్చటం మినహా మరేమీ చెయ్యలేకపోయాను. ●

---



చేతులకి వాచీలున్న ముగ్గురు ఆసామీల యెదుటికి వెళ్ళి ఒకడు 'టైమెంతయింది బాబు' అన్నాడు.

1వ వాడు : ఏడూ, పది నిమిషాలు!
(అని గడుసుగా చూశాడు)

2వ వాడు: సరిగ్గా యేడు!
(అన్నాడు దర్జాగా)

3వ వాడు: ఏడు నిముషాల తక్కువేడు!
(అన్నాడు సానుభూతి పరంగా)

---